# భాగస్వాములు

శ్రీ పూడిపెద్ది వెంకటరమణయ్య





(కచేరీ సావిడీ, రెండీజీ కుర్చీలు - ఒక కూర్చునేకళ్లకుర్చీ - దీపాలు వెలిగించేసేరు. ఒక ఈజీకుర్చీలో సోమనాథం పడుక్కొని - చిన్న ఊలపాట పాడుతూ కాళ్లు ఎదుటికళ్ల కుర్చీలోకి చాచి ఆలోచించుచున్నాడును. లోపలనుండి బిరబిరా లీల ప్రవేశం.)

లీల:—Good morning Sir.

సోమ:—Good morning ఏమిటికథా? అంత ఉత్సాహంగా వచ్చేవు?

లీల రెండో ఈజీకుర్చీలో కూర్చుని కళ్ల కుర్చీలోకి భర్తకాళ్ల ప్రక్కను కాళ్లు దొంతి పెట్టి అనుమానంగా భర్తముఖం చూచును. సోమనాథం చలించకుండా కూర్చుండును.

లీల:—ఏమండీ నేనిలా కూర్చోవచ్చునా?

సోమ:—నీకు సదుపాయంగా ఉంటేను.

లీల:—అదికాదులెండి కొందరు సనాతనులు భర్తతో సమంగా కూర్చో కూడదు భార్య్యా లంటారు కదూ?

సోమ:—అలాగా?

లీల:—ఔనండీ! మనమిద్దరమూ ఈ సంసారంలో సమాన భాగస్వాములమే కదూ.

సోమ:—ఇతరులకు.

లీల:—మీ మనస్సులో [illegible] దాచుకో కుండా చెప్పండి! నే[illegible]తో సమానను కానా?

సోమ:—నువ్వు పొట్టి నేను పొడుగు. నువ్వు సన్నం, నేనువలయం, నిన్నాడుదనాలి నన్ను మగవాడనాలి, మనకు పిల్లలుపుడితే నిన్ను అమ్మా అంటారు, నన్ను అయ్యా అంటారు.

లీల:—అయితే మాత్రం. నన్ను ఖుల్కాగా దాసీలాగు చూడకూడదు. ఇంట్లో నా మాటకూ మీ మాటకూ సమానమయిన గౌరవం ఉండాలి. ఇప్పుడు మిమ్మల్ని నేను ఏమండీ అంటే నన్ను మీరు ఏమండీ అనవద్దూ? అన్యాయంగాని నను ఒసేవ్ ఒసేవ్ అని కూలిదానిని పిలిచినట్టు మీరు పిలువవచ్చునా?



సోమ:—కూడదు. ముమ్మాటికి కూడదు. ఆలాగున భార్యను పిలచినవాడు కఠినుడు దుర్మార్గుడూను.

లీల:—మరీ వాడాని కడుగుతున్నాను. మ. వాడి యెక్కువేమి టండీ ఆడుదానికంటె ?

సోమ:—ఆట్టే నిదానించి చూస్తే మి సమూ గడ్డమూను - అయి ఇప్పుడు స్వయం సుంత్రి పద వచ్చిన దగ్గరనుండీ ఆ చిక్కు కూడా లేదు.

లీల:—అబ్బ ! అదికాదండీ మీరు చెప్పినట్టు నేను వినినప్పుడూ, నేను చెప్పినట్టు మీరు వినవద్దూ ?

సోమ:—వినాలి, చెప్పాలే రోగము లేకుండా ఉంటాను. అన్నీ వినడానికే దేవుడు చెవులిచ్చేడు - ఈ పాఠం నాలుగో తరగతిలో చెప్తారు.

లీల:—ఔనండీ - నేనూ శాస్త్ర చదువుతున్నాను, నాకూ తెలుసును ఆ సంగతి. కాని ఆడుది మగవాడితో అన్ని విధాలా సమాన అని మీరొప్పుకుంటారా ?

సోమ:—నాకేమీ అభ్యంతరం లేదు. కాని నేనొక్కడ్ని ఒప్పుకొంటే ఏంలాభం. లోకం అంతా ఒప్పుకోవాలి.

లీల:—(సగర్వంగా) నాకు లోకంతో పని లేదు. కలసి జీవయాత్ర సాగించవలసిన వాళ్లం మన ఇద్దరమునూ - నాకు మీ అభిప్రాయం కావాలి.

సోమ:—నేను నీతో ఏకీభవిస్తున్నాను. నీ వాదన నేనొప్పుకున్నాను సరా?

లీల:—అలాగంటే కాదు. మీ రెప్పుడూ నన్ను మీతో సమానంగా చూడాలి.

సోమ:—చూస్తాను, ఈ రెండుకళ్లూ సరిగా ఆనకపోతే ఒకకళ్లజోడు కొనుక్కొని నాలుగు కళ్లతో చూస్తాను.

లీల:—చూడడమంటే కళ్లతో చూడడం కాదండీ – నిత్య వ్యవహారంలో నెమరుముల్లంతయినా, మీకంటే నేను తక్కువ కాకూడదు. అన్నిటిలోను తూచిన సమత్వం చూపాలి. మగవాడననే గర్వంతో మీ రెక్కువ తక్కువ మాటలాడను.

సోమ:—ఆడను. కలలోనైనా ఎక్కువ తక్కువ లాడను.

లీల:—(ఉత్సాహంగా) అదీ! ఇప్పుడు తెనిసిందా!

సోమ:—ఒక చిన్నమేనా హెచ్చూ తగ్గూ లేకుండా నీకెంత తెలిసిందో నాకూ అంతే తెలిసింది.

లీల:—అయితే మరి ఇటు పయినుండీ మీరలా నడుచుకుంటారా?

సోమ:—అడుగుల వ్యత్యాసం రాకుండా నడుచుకుంటాను.

లీల:—(ముద్దులు గునుస్తూ) అబ్బ! మీ రలాగంటే పనికి రాదు.

సోమ:—అయితేమరి నే నెలాగనాలి? ఇంగ్లీషులో చెబుదునా?

లీల:—అబ్బ! అది కాదండీ అన్నిటిలోనూ మీరుకూడా నాతో సమానంగా ఉంటానని ఒట్టు వేసుకోండి.

సోమ:—తప్పకుండ అలాగే ఉంటాను.



లీల:—అలాగే ఉంటానంటే పనికిరాదు. సంసారం అద్దం అయితే ఒకరు ముఖం ఒకరు నీడాలా గుండాలి మనం, అంత ఒప్పందలతో అలాగుంటాని ఒట్టు వేసుకోండి చేతిలో చెయ్యి వేయుండి. (చేయిచాచును)

సోమ:—ఒట్టులోకూడా సమత్వం ఉండాలి. నీ చెయ్యి క్రిందయి నా చెయ్యిమీదయితే తప్పు కాదూ?

లీల:—అయితే మరెలాగు.

సోమ:—నీచెయ్యి ఇలాపెడకు త్రిప్పు. తూరుపు ముఖంగా అరచేయి ఉంచు.

లీల:—(అట్లు చేయిఉంచును)

సోమ:—(ఆమె చేతిక్రిందినుండి తనచేయి చొనిపి ఆమె కుడిఅరచేయి తన యెడమ అరచేతితో తాకును)

సోమ:—ఇగ సమమయిన ఒట్టు.

లీల:—ఔను - సమత్వం సూచించడానికి ఇంగిలీషువాళ్లు చేతులు కలుపుతారు కారండీ.

(ఆ చేతులలాగుంచి నవ్వు ముఖాలతో నిలచి మనఇద్దరమూ సమానులము - సమానులము సమానులము! అని ఏకగ్రీవంగా అంటారు. తెరజారును)

2 (రంగము)

పడుకగది. ఎదురుగా ఉన్న రెండు గోడలను రెండు నిలువుటద్దాలు - ఇటునుండి లీలా! అటునుండి సోమనాథం ప్రవేశింతురు. ఆవైపు అద్దందగ్గర సోమనాథం నిలబడతాడు. లీల చిలుక కొయ్యనున్న రవికె తీయును. సోమనాథం చిలుక కొయ్యనున్న కోటును తీయును. ఆమె రవికె తొడుగుకొను చుండును. అతడు కోటు తొడుగుకొను చుండును.

లీల:—ఏమండీ సార్?

సో:—ఏమండీ మేడమ్?

లీల:—నేపీబ్లూ కోటేస్తున్నా రెందుకూ?

సోమ:—క్రేప్ సిల్కురవికె తొడుగుతున్నా రెందుకూ?

లీల:— నేను సినిమాకు వెళుతున్నాను.

సోమ:—నేను నాటకానికి వెళుతున్నాను.

లీల:—ఇంట్లోనో

సోమ:—ఇంట్లోనో?

లీల:—నేను వెళ్ళకపోతే బాగుండదు. వాళ్ళ పద్మతో తప్పకుండా వస్తానని మాట యిచ్చి మరీ వచ్చేను.

సోమ:—నేను వెళ్ళకపోతే బాగుండదు. వాళ్ళ రామంతో తప్పకుండా వస్తానని మాట యిచ్చి మరీ వచ్చేను.

లీల:—బాగుందండీ ఇలాగయితే ఎలాగు? నామాట పడకపోతే నాకు స్వతంత్రత ఏమిటి?

సోమ:—బాగుందండీ ఇలాగయితే ఎలాగు? నామాట పడకపోతే నాకు స్వతంత్రత ఏమిటి?

లీల:—మీరు రేపు వెళ్లండి?

సోమ:—మీరు రేపు వెళ్లండి?

లీల:—ఏమిటీ మొండితనం? అవతల వేళయి పోతూంది?

సోమ:—ఏమిటీ మొండితనం అవతల వేళయి పోతూంది?

లీల:—(రిస్టువాచీ చూచి) తొమ్మిదీ!

సోమ:—(రిస్టువాచీ చూచి) తొమ్మిదీ!

లీల:—నేను వెళ్లక మానను?

సోమ:—నేను వెళ్లక మానను?

ఆమె ఇటు తిరుగును. ఆతడును తిరిగి ఆమెకు ముఖాముఖి నిలచును.

లీల:—నేను వెడలిపోతున్నాను. ఇంటి బాధ్యత మీకు లేదూ?

(ఆమె భుజమును భుజమంట సమానముగా నిలచి)

సోమ:—నేను వెళ్లిపోతున్నాను. ఇంటి బాధ్యత మీకు లేదూ?

లీల:—మీతో చెప్పడం నాది పొరపాటు!

సోమ:—మీతో చెప్పడం నాది పొరపాటు!

లీల:—రెండడుగులు పెట్టును! (భర్త) కొలగా ఆమెతో కుడియెడమలు చూచుకుంటూ అడుగులు పెట్టును!

ఆమె దడదడా నడచును. ఆతడు దడదడా నడచును.

లీల:—ఇది మీకు ధర్మమేనా? మిమ్ములను బ్రతిమాలుతాను - నన్ను వెళ్లనీయండి.

సోమ:—ఇది మీకు ధర్మమేనా? మిమ్ములను బ్రతిమాలుతాను నన్ను వెళ్లనీయండి!

(గడ్డములు బట్టి బ్రతిమాలు కుంటారు అన్యోన్యం)

లీల:—సరే - ఏమయితే. అదే కానీయండి నేను వెళ్లిపోతాను.

సోమ:—సరే - ఏమయితే అదే కానీయండి నేను వెళ్లిపోతాను.

(వీధిగుమ్మము ద్వారము కడకు సమానంగా అడుగులు పెడుతూ ఒక్కసారిగా ద్వారం చెంతకు వచ్చి నిలస్తారు)

ఇద్దరునూ ఒకరికంటే ఒకరు ముందుగా గుమ్మము దాటవలెనని నాలుగు కాళ్లూ ద్వారమునకు సరిపడా లోగుమ్మంలో ఉంచుతారు. వాని కడ్డుగా ఈమె ఎడమచేయి చాచి ద్వారబంధమునకు దమాయించును - ఆమె కడ్డుగా అతని కుడిచేయిచాచి ద్వారబంధమునకు దమాయించును.)

లీల:—ఇక వెళ్లండి ఎలా వెళతారో!

సోమ:—ఇక వెళ్లండి ఎలా వెళతారో!

లీల:—కానీయండయితే.

సోమ:—కానీయండయితే.

ఇద్దరూ జాలిగా వీధిలోకి చూస్తూ నిలబడిపోతారు.

తెరజారును.


## కుట్టుపని స్వబోధిని

**Tailoring and Cutting**

ఇందు పెక్కువిధములైన డబిల్ బ్రెస్టు సింగల్ బ్రెస్టు స్పోర్టింగ్ మిలిటరీ యూనిఫారమ్సు మొదలగు కోట్లును, వెయిస్టుకోట్లును, ట్రౌజర్లను, షర్టులు; జాకెట్లు ప్రత్యేక చిత్రపటములతోను డ్రాయింగులతోను, లెక్కలతోను కత్తిరించు కొత్త పద్ధతులు స్త్రీలకుకూడ సులభముగ బోధపడునటుల వ్రాయబడియున్నవి. ప్రతిదర్జీవారికిని ముఖ్యముగా చేతులో వుండవలసిన పుస్తకము. దీని వెల 0-10-0

ది ఓరియంటల్ బుక్ డిపో, మద్రాసు